తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం, 23 మే 2024 | పేజీల్-12

## తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు

**హైదరాబాద్,మే22:** తెలంగాణలో మరో మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. 23న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. 24న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. 25న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది.



# చేసిన పనులు చెప్పకోలేక ఓడిపోయాం

### కాంగ్రెస్‌కు ఓటేసినందుకు ప్రజలు బాధపడుతున్నారు
### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ నేత కేటీఆర్

**రేవంత్ బిజెపిలోకి పోవడం ఖాయం**

మాజీమంత్రి కేటీఆర్ ఊహాగానం

మళ్లీ కరెంట్ కోతలు.. ఇన్వర్టర్ల మోతలు

విద్యుత్ సబ్ స్టేషన్ల ముట్టడి.. ట్రాన్స్‌ఫార్మర్ల పేలుళ్లు

ఆరు నెలల్లోనే ఆరుదశాబ్దాలు దౌర్భాగ్యం

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ట్వీట్**

**నర్సంపేట,మే22:** మా ప్రభుత్వ హయాంలో చేసిన మంచి పనులు చెప్పుకోలేక.. స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి కూడా యువతకు దూరమయ్యాం. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పెంచి కూడా వారికి దూరమయ్యాం. ఇలా చేసింది చెప్పుకోలేక ఓడిపోయామన్నారు. నర్సంపేటలో ఏర్పాటు చేసిన వరంగల్- నల్లగొండ --ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని పార్టీ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఈ ఎన్నికలతో ఫలితంలో ప్రభుత్వం కూలిపోయేది లేదు. తారుమార అయ్యేది లేదు. 6 నెలల క్రితం అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. కేసీఆర్‌తో సహా అందరం ప్రతి నియోజవర్గంలో పర్యటించాం. దయచేసి మోసపోకండి.. గోసపడుతామని చెప్పాము. కానీ ప్రజలు కాంగ్రెస్ వాగ్దానాలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. ఇప్పుడు బాధపడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. చదువుకున్న విద్యావంతులు కాంగ్రెస్ పాలన గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ప్రస్తుతం వ్యవసాయం పరిస్థితి ఏంటో ఆలోచించండి. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అందమైన నినాదాలు ఎక్కడున్నాయో ఆలోచించండి. నాకు ఓటు వేస్తే 2 లక్షల రుణమాఫీ దస్త్రంపై డిసెంబర్ 9న తొలి సంతకం చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడు. అర్జంట్‌గా బ్యాంక్‌కు వెళ్లి మిగతా 2లో..

# మోడీకి సరితూగే వ్యక్తి దేశంలో లేరు

### అసాధ్యం అనుకున్నవన్నీ సుసాధ్యం చేశారు
### పివోకెను కలుపుకోవడానికి ప్లాన్‌సిద్ధం
### రాజ్యసభ బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్



**నల్లగొండ,మే22:**
ప్రధాని మోడీకి సరితూగే వ్యక్తి దేశంలోనే లేరని బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. అసాధ్యమైన పనులను సుసాధ్యం చేసిన నాయకుడు మోదీ అని కొనియాడారు. కాశ్మీర్ లాల్ చౌక్ లో రాహుల్, ప్రియాంక స్వేచ్ఛగా తిరిగేలా చేశారని చెప్పారు. తూటాలతో ఉండే కాశ్మీర్ నేడు లక్షలాది మంది పర్యాటకులతో సందడిగా మారిందంటే దానికి మోదీ కారణమన్నారు. మిగతా 2లో..

# స్త్రీనిధిలో పాతుకుపోయిన రిటైర్డ్ ఉద్యోగులు

### అవకతవకల నేపథ్యంలో విచారణకు మంత్రి ఆదేశం
### కోడ్ ముగిసిన తరువాత చర్యలకు రంగం సిద్ధం

**వరంగల్,మే22:**
తెలంగాణ స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్లో రిటైర్డ్ ఉద్యోగుల పెత్తనం, సిఎస్ఆర్ నిధుల మళ్లింపు, ఇతర అభియోగాల నేపథ్యంలో స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్ పై మంత్రి సీతక్క జనవరి నెలలో సమీక్ష నిర్వహించి స్త్రీనిధిలో అవినీతి ఆరోపణలపై విచారణకు ఆదేశించారు. ప్రస్తుతం ఆ సమాఖ్యకు మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎ.జి.యం స్థాయి విశ్రాంత నాబార్డ్ అధికారి అయిన జి.విద్యాసాగర్ రెడ్డి గత 13 సంవత్సరాలుగా కొనసాగుతున్నారు. ఈయనతో పాటు ఉన్నత స్థాయిలో డి.జి.యం పోస్టుల్లో బి.విద్య సాగర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రాజరావ్, రవికుమార్, ఏర్రమల్ల.రమేష్ లాంటి అగ్రవర్ణ రిటైర్డ్ ఉద్యోగులు సంవత్సరాల తరబడి సంస్థలో పాతుకు పోయారని సమాచారం. రిటైర్డ్ ఉద్యోగులు ఏళ్లకు ఏళ్లు కొనసాగుతుండటం ద్వారా సంస్థలో వున్న సీనియర్ ఉద్యోగులకు ప్రమోషన్లు రాకపోవడటంతో పాటు వారి వేధింపుల వలన సుమారుగా 400 మంది ఉద్యోగులు రాజీనామా చేసి వెళ్లిపోవడం జరిగింది. ఇదే విషయమై పలుమార్లు పాత,కొత్త ప్రభుత్వానికి, మంత్రులకు, ముఖ్యమంత్రి ప్రజావాణిలో వరుసగా పిర్యాధులు వెళ్లిన నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. అంతే కాకుండా తమ హక్కుల గురించి ప్రశ్నించిన మిగతా 2లో..

# చేసిన పనులు చెప్పుకోలేక ఓడిపోయాం

మొదటిపేజీ తరువాయి..

2 లక్షల రుణం తెచ్చుకోవాలని కూడా సూచించారు. డిసెంబర్ 9 పోయింది.. మరో పది రోజులు అయితే జూన్ 9 వస్తది. ఆరు నెలలు గడిచిపోతది. తొలిరోజే సంతకం చేస్తానని మోసం చేసిన రేవంత్ రెడ్డి నిలబెట్టిన అభ్యర్థి పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో ఆలోచించాలని గ్రాడ్యుయేట్లను కేటీఆర్ కోరారు. రైతు భరోసా 15 వేలు ఇస్తా.. భూయజమాలకు కాదు కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇస్తానని రేవంత్ నమ్మబలికాడు. రైతు కూలీలకు ఏడాదికి 12 వేలు ఇస్తానని అన్నాడు. కౌలు రైతులకు రైతు భరోసా రాలేదు. తొలిసారి మోసపోతే మోసం చేసినోడిది తప్పు. రెండోసారి కూడా వాడి చేతిలో మోసపోతే మనది తప్పు అయితదని కేటీఆర్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే టెట్ పరీక్ష ఫీజు రూ. 20 వేలు చేస్తరని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ ఓటుతో ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఒక గళాన్ని మండలికి పంపించాలని కేటీఆర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తా అన్నాడు. 50 వేలతో మెగా డీఎస్సీ అన్నాడు. ఈ రెండు అమలు కాలేదు. కానీ 30 వేల ఉద్యోగాలు ఇచ్చాను అంటున్నారు. అవి కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలు. లీగల్ సమస్యల వల్ల ఆగిపోయాయి. కేవలం కాగితాలు ఇచ్చి తాను ఇచ్చానని ఊదరగొడుతున్నారు. విచక్షణ కలిగిన విద్యావంతులు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. సమాజానికి దిక్సూచిగా ఉంటూ, దిశానిర్దేశం చేసేది మీరే.. మీరు కూడా మళ్లీ మోసపోతారా..? లేదా మేల్కొని ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారికి అవకాశం ఇస్తారా..? ఆలోచించుకోవాలి.

బీఆర్ఎస్ తరపున రాకేశ్ రెడ్డికి కేసీఆర్ అవకాశం ఇచ్చారు. రాకేశ్ రెడ్డి సామాన్య రైతు కుటుంబంలో పుట్టారని అన్నారు. తెల్లారి లేస్తే బూతులు తిట్టుడు, వెకిలి పనులు చేసుడు కాంగ్రెస్ అభ్యర్థి లక్షణం. దందాలు చేయడం, బెదిరించడం వంటి కేసులు నమోదైనట్లు కాంగ్రెస్ అభ్యర్థి అఫిడవిట్‌లో ఉన్నాయి. తీన్మార్ మల్లన్న అఫిడవిట్‌లో 56 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆడపిల్లల ఫొటోలు మార్ఫింగ్ చేసిన కేసులు, అనుమతి లేకుండా అమ్మాయిల ఫోన్ నంబర్లను ఫేస్‌బుక్‌లో పెట్టిన కేసులు, బ్లాక్ మెయిల్ చేసిన కేసులు.. ఇలా 56 క్రిమినల్ కేసులు ఉన్న మహానుభావుడికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. కాబట్టి అభ్యర్థుల గుణగణాలు చూడాలి. మండలిలో వైట్ కాలర్ వర్కర్ ఉండాల్నా.. బ్లాక్ మెయిలర్ ఉండాల్నా ఆలోచించండి. బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే నర్సంపేట యువత తరపున రేపు మండలిలో గల్లా పట్టి అడిగే పరిస్థితి మాత్రం ఉంటదని అన్నారు. నిరుద్యోగ భృతి ఎక్కడా అని ప్రభుత్వాన్ని నిలదీసే వాయిస్ ఉంటది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరు రైతు బిడ్డలుగా, విద్యావంతులుగా మోసాన్ని గ్రహించి ఓటేయకపోతే నష్టపోయేది మీరే. నోటిఫికేషన్లు ఇవ్వకపోయిన పట్టభద్రులు ఓటేశారు అని ప్రభుత్వం అనుకుంటది. జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, నిరుద్యోగ భృతి ఇవ్వకపోయినా మాకు ఓటేశారు అనుకుంటారు. ఒక్క పరీక్షకు కూడా ఫీజు ఉండదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు టెట్ ఫీజు రూ. 400 ఉండే. ఇప్పుడు రూ. 2 వేలు అయింది. మళ్లీ వాళ్లకు ఓటేస్తే టెట్ ఫీజు రూ. 20 వేలు చేయరా..? ఆలోచించండి. పదేండ్లలో రేవంత్ ఊదరగొడుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గత ఆరు దశాబ్దాల కన్నీటి దృశ్యాలు.. 6 నెలల కాంగ్రెస్ పాలనలోనే ఆవిష్కృతమయ్యాయని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్(ట్విటర్) వేదికగా విమర్శించారు. పదేళ్ల లేని కరెంట్ కోతలను మళ్లీ చూస్తున్నామన్నారు. విద్యుత్తు సబ్ స్టేషన్ల ముట్టడి చూస్తున్నట్లు తెలిపారు. మోటార్లు కాలుతున్నాయని, ట్రాన్స్‌ఫార్మర్లు పేలుతున్నాయని ఎద్దేవా చేశారు. మళ్లీ చాన్నాళ్లకు ఇన్వర్టర్లు, జనరేటర్ల మోతలు చూస్తున్నట్లు చెప్పారు.



తెలంగాణలో ఎంతో ప్రగతి సాధించాం. కొత్త జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు, తండాలు గ్రామపంచాయతీలు అయ్యాయి. ఐటీ ఎగుమతులు పెరిగాయి. పరిశ్రమలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత పార్టీ మారుతారని.. ఆయనకు అనుకూలంగా ఉండే బీజేపీలోకి వెళ్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సంచలన ఆరోపణలు చేశారు. హనుమకొండలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలు గోస పడుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేస్తామని చెప్పారని... ఇచ్చిన హామీలు అమలు చేయటంలో ఘోరంగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. కేసీఆర్ రైతు బంధు ఇచ్చి రైతులకు అండగా నిలిచారని.. కానీ ఓట్ల కోసమే రేవంత్ రైతుబంధు వేస్తున్నారని ఆరోపించారు. విద్యావంతుల పక్షాన కొట్లాడే వారిని పట్టభద్రుల ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పరిశ్రమలు తెస్తే.... కాంగ్రెస్ హయాంలో వెనక్కి పోతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న లాంటి వారికి ఓటుతో ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలని.. గెలిపిస్తే పట్టభద్రుల సమస్యలపై పోరాడుతారని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నోటిఫికేషన్‌లు ఇస్తానని చెప్పి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలను.. తమ గొప్పలు అని చెబుతూ సాగునీరు పంట పొలాలు ఎండుతున్నాయన్నారు. ట్రాక్టర్లు ఉండాల్సిన పొలంలో ట్యాంకర్లు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. చుక్కనీరు లేక బోసిపోయిన చెరువులు దర్శనమిస్తున్నాయి. పాత అప్పు కట్టాలని రైతులకు నోటీసులు వస్తున్నాయి. రైతుబంధు కోసం నెలలపాటు పడిగాపులు కాయాల్సి వస్తోంది. తడిసిన ధాన్యాన్ని కొనే దిక్కు లేదు. పదేళ్ల తరువాత అన్నదాతల ఆత్మహత్యలు చూస్తున్నాం. విత్తనాల కోసం రైతుల మొక్కులు.. క్యూలైన్ లో పాసుబుక్కులు చూస్తున్నాం. కాంగ్రెస్ పాలనలో ఇలాంటి విషాద దృశ్యాలు ఇంకెన్ని చూడాలో. ఎంజీఎం ఆసుపత్రిలో 5 గంటల విద్యుత్ కోత బాధాకరం. ఆసుపత్రులను కూడా ఈ ప్రభుత్వం నిర్వహించలేకపోతోంది. కరెంటు కోతలు లేవని సీఎం, మంత్రులు పదేపదే అంటున్నారు. ఆసుపత్రుల్లో కరెంట్ కోతలకు ఎవరు బాధ్యత వహిస్తారని కేటీఆర్ ప్రశ్నించారు.

**ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి కేటీఆర్ సాయం**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మానవత్వాన్ని చాటుకున్నారు. ఆక్సిడెంట్‌కు గురైన వ్యక్తిని తన ఎస్కార్ట్ కారులో హాస్పిటల్‌కు తరలించారు. వరంగల్ లేబర్ కాలనీ వద్ద అంజయ్య (55) అనే వ్యక్తి ఆక్సిడెంట్‌కు గురై రోడ్డుపై కిందపడి ఉన్నాడు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచార నిమిత్తం అటుగా నర్సంపేటకు వెళ్తున్న కేటీఆర్ అతన్ని చూసి వెంటనే కారు దిగారు. తన కాన్వాయ్‌లోని ఎస్కార్ట్ కారులో అత్యవసర చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం హాస్పిటల్‌కు తరలించారు. సకాలంలో స్పందించి బాధితుడికి అండగా నిలిచిన కేటీఆర్‌ను పలువురు ప్రశంసించారు.

# మోడీకి సరితూగే వ్యక్తి దేశంలో లేరు

మొదటిపేజీ తరువాయి..

పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను భారత్ లో కలపడానికి మోడీ యాక్షన్ ప్లాన్ రెడీ చేశారని చెప్పారు. బీఆర్ఎస్ వ్యతిరేకతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు లక్ష్మణ్. గ్యారెంటీలు, ఉచితాల పేరు మీద మనం కట్టిన పన్నుల డబ్బులను వృధా చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోలులో జరిగిన అవినీతి పై రేవంత్ సర్కార్ ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. యాదాద్రి జిల్లాలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వ్యతిరేకతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని లక్ష్మణ్ అన్నారు. గ్యారెంటీ లు, ఉచితల పేరు మీద మనం కట్టిన పన్నుల డబ్బులను వృధా చేస్తున్నారని, కేసీఆర్ వేల కోట్లు దోచుకొని రేవంత్ రెడ్డి కి చిప్ప చేతికి ఇస్తే ఆ చిప్ప పట్టుకొని పదహారు వేల కోట్లు అప్పు తెచ్చిడన్నారు లక్ష్మణ్. అంతేకాకుండా.. ఢిల్లీకి రెండు వేల కోట్ల రూపాయల కప్పం కట్టిన రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాళేశ్వరం, విద్యుత్ మీద జరిగిన అవినీతి పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదు.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను భారత్ లో కలపడానికి మోడీ యాక్షన్ ఎ÷-లాన్ అని ఆయన అన్నారు.



ఇకపోతే నల్లగొండ బీజేపీ కార్యాలయంలో బీజేపీ నేత, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మీడియాతో మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ గాలికి వదిలేసిందని ఆమె అన్నారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ ఏమైందో కాంగ్రెస్ నేతలు చెప్పాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పాలనలో పాలనరాహిత్యం అవగాహన రాహిత్యం స్పష్టంగా కనిపిస్తుందని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాల్సిన అవసరం లేదు.. గెలిపిస్తే ప్రయోజనం కూడా లేదన్నారు డీకే అరుణ. నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలు తెలిసిన ఏకైక వ్యక్తి బీజేపీ అభ్యర్థి అని, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి బిజెపి అభ్యర్థి విజయంమే పరిష్కారమన్నారు.

# స్త్రీనిధిలో పాతుకుపోయిన రిటైర్డ్ ఉద్యోగులు

మొదటిపేజీ తరువాయి..

యస్సీ, ఎస్టీ బీసీ ఉద్యోగులను టార్గెట్ చేస్తూ వారిపై అక్రమ బదిలీలు, ప్రమోషన్ల నిరాకరణ, వారి ఫోన్లను ట్యాపింగ్ చేయడం, జీపీఎస్ ట్రాకింగ్ చేయడం, తప్పుడు ఫిర్యాదులు స్వీకరించి నిరాధార ఆరోపణలతో తప్పుడు వార్తలు వ్రాయించడం లాంటివి చేయడంతో వేధింపులు భరించలేక 6 గురు బాధిత ఉద్యోగులు జాతీయ రాష్ట్ర యస్సీ, ఎస్టీ, బిసి, మానవ హక్కుల కమిషన్ ,లేబర్ కమిషన్లను అశ్రయించడం జరగింది. అంతే కాకుండా స్త్రీ నిధి బోర్డుకు అప్పీల్ చేసుకోగా బోర్డు సభ్యులు సానుకూలంగా స్పందిస్తూ స్త్రీనిధి కి చాలా సంవత్సరాల నుండి సేవా చేస్తున్నారు కాబట్టి తొలగించడం కాకుండా మైనర్ పెనాలిటిని విధించి విధుల్లోకి తీసుకోవాలనే తీర్మానం చేయాలని చెప్పగా స్త్రీ నిధి యం.డి విద్యాసాగర్ రెడ్డి అట్టి ప్రతిపాదనను ఒప్పుకోకుండ ప్రిన్సిపల్ సెక్రటరీ మీటింగ్ కు రాలేదనే సాకుతో ఆ నిర్ణయాన్ని అమలుచేయలేదు. తదుపరి సమావేశంలో 15 మంది డైరెక్టర్లు సానుకులంగా స్పందించినా ప్రిన్సిపల్ సెక్రెటరీ ఒప్పుకోలేదని అప్పీల్ రిజెక్ట్ చేయడం జరిగింది. ఈ విధంగా యస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగులను టార్గెట్ చేస్తున్నా విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి సంస్థ ఉద్యోగులు, ఎస్సీ ఎస్టీ, బిసి కుల సంఘాల బాధ్యులు తీసుకువెళ్ళారు. ఈ క్రమములో ప్రభుత్వం అన్ని శాఖలలో, బోర్డులు, కార్పొరేషన్లలో పాతుకు పోయిన విశ్రాంత అధికారుల వివరాలు సేకరించి తొలగించేందుకు రంగం సిద్ధం చేసిందని తెలిసింది, మంత్రిగారు స్పందిస్తూ స్త్రీ నిధిలోని రిటైర్డ్ ఉద్యోగుల తొలగింపు అనేది కూడా ప్రభుత్వం దృష్టిలో వుంది కానీ ఎలక్షన్ కోడ్ కారణంగా నిర్ణయం తీసుకోలేకపోతున్నాము, కోడ్ ముగిసిన వెంటనే చర్యలు వుంటాయని తెలియజేశారు. స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ జి.విద్యాసాగర్ రెడ్డి తొలగింపు అనివార్యం కావడంతో, కేవలం మేనేజింగ్ డైరెక్టర్గా తొలగించడమే కాకుండా ఆయన పీరియడ్లో జరిగిన స్త్రినిధి లావాదేవీలను, నిధుల మళ్లింపు, ఐబీ ఫండ్, సైబర్ హుడ్ సెంటర్లు, వి.ఎల్.ఇ కమిషన్, పాలకుర్తి టైలరింగ్, శిక్షణ కార్యక్రమాలలో జరిగిన ఖర్చులు, జనరల్ బాడీ సమావేశం ఖర్చులు, కొనుగోలు లాంటి వాటిపై విజిలెన్స్ విచారణ జరపించి చర్యలు తీసుకోవాలని గిరిజన, ప్రజా సంఘాల కోరుతున్నారు.

# అంగట్లో అమ్మకానికి పసికందు

## స్వచ్ఛంద సంస్థ చొరవతో బయటపడ్డ వ్యవహారం

హైదరాబాద్,మే22: నగరంలో 3 నెలల పసికందును అమ్ముతున్న ముఠాని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సభ్యసమాజం తలదించుకునేలా కొందరు మహిళలు ఈ దురాగతానికి పాల్పడ్డారు. వీరు మానవత్వం మరచి అంగట్లో ఆడబిడ్డను అమ్మకానికి బేరం పెట్టారు. ఓ స్వచ్చంద సంస్థ ద్వారా వీరి గుట్టు రాట్టయ్యింది. అక్షర జ్యోతి ఫౌండేషన్ కి చెందిన మహిళలు తమకు ఆడిపిల్ల కావాలని స్టింగ్ ఆపరేషన్ చేయగా మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిరామకృష్ణ నగర్‌లో శోభారాణి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లో ఆర్ ఎం పీ వైద్యురాలు శోభారాణి ఈ పని చేస్తుందని ఆమెని సంప్రదించగా, అమ్మాయి ని 4.50 లక్షలకు ఇప్పిస్తానని ఫోన్ ద్వారా చెప్పింది. దీంతో.. ముందుగా 10 వేలు అడ్వాన్స్ గా చెల్లించి, బుధవారం నాడు పాపకోసం వారు క్లినిక్ కు రాగ వేరే మహిళా అక్కడకు ఓ పాపతో వచ్చి వీరికి అప్పగించారు. దీంతో సంస్థ మహిళలు పోలీసులకు, మీడియాకు సమాచారంఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని వీరందరిని పోలీస్ స్టేషనకు విచారణ కోసం తరలించారు. పేద కుటుంబం పిల్లలను పోషించడం భారమణి తల్లి చెప్పడంతో మానవత్వంతో అమ్మాయిని పిల్లలు లేనివారికి అమ్మానని శోభరాణి చెప్పడం కోసమెరుపు. శోభారాణి ఇంకా కొన్ని హాస్పిటల్ పేర్లు, చిలకనగర్‌లో మరో మహిళా ఆర్ ఏం పీ, మ్యారేజ్ బ్యూరో మహిళా పేర్లను వారి వివరాలను కూడా తెలియజేసినట్టు సమాచారం. వీరందరు కలిసి ఈ పని చేసినట్టు తెలియజేసింది.

## ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి

# ఒకరు మృతి మరొక్కరి పరిస్థితి విషమం





**రాజంపేట ప్రజాజ్యోతి మే 22:-** కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి రాజంపేట మండలం తలమడ్ల గ్రామానికి వెళుతున్న ఆటో బోల్తా పడి ఒకరు మ-రణించారు మరొక్కరి పరిస్థితి విషమంగా ఉంది, పలువురికి గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే తలమడ్ల గ్రామానికి చెందిన గడ్డం గంగారం జీవన వృత్తి ఆటో డ్రైవర్ అతను రోజు కామారెడ్డి నుండి తలమడ్ల కు ప్యాసింజర్ ఆటో నడుపుతాడు. బుధవారం సాయంత్రం 4:30 నుండి కామారెడ్డి నుండి తలమడ్లకు వెళ్తున్న సమయంలో జంగంపల్లి నుండి తలమడ్ల కు వెళ్లే దారిలో మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు అటు బోల్తా పడింది.ఆ సమయంలోనే ఆటోలోని ప్యాసింజర్లకు దెబ్బలు తగలడంతో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని కామారెడ్డి ఏరియా హాస్పిటల్ కి తీసుకెళ్లరు. అందులోని ఒకరు కొండాపూర్ గ్రామానికి చెందిన కిసరి సరిత మృతి చెందిందని వైద్యులు చెప్పారు. తలమడ్ల గ్రామానికి చెందిన మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఆటో డ్రైవర్ కు పలువరకి గాయాలు అయ్యాయి. మృత్యువు ఆరేపల్లెలోని తమ బంధువుల ఇంటికి వెళ్లే మార్గమధ్యంలో అనంత లోకాలకి వెళ్లిపోయారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను పెంచాలి

### – మాజీ ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్



**చేవెళ్ల మే 22(ప్రజా జ్యోతి):** బీసీల రిజర్వేషన్లను 22 శాతం నుంచి 42 శాతానికి పెంచిన తర్వాతే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించాలని మాజీ ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన చేవెళ్ల మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రజా జ్యోతి ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లను పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలాన్నారు. బీసీల కులాల వారీగా జనాభా లెక్కలు తీసి బీసీలకు సమన్యాయం చేయాలన్నారు. రిజర్వేషన్లను 42 శాతానికి పెంచకుండా జూన్ చివరిలో ఎన్నికలు జరుపుతామని ప్రభుత్వం ప్రకటించడానికి తీవ్రంగా ఖండించారు. బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని కోరారు. బీసీల రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే బీసీలంతా ఏకమై ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు.

## చిన్ననాటి మిత్రుడిని పరామర్శించిన

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ మే 22(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలో చిన్ననాటి మిత్రులు ఆగం నర్సింగ్ తండ్రి ఆగం ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా వారి నివాసమునకు వెళ్లి మిత్రుడు ఆగం నర్సింగ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ . ఈ కార్యక్రమంలో నాయకులు రంజిత్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, నర్సింగ్ రావు, మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల్లో అధిక దిగుబడికై రేపు విత్తన మేళా

### – మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్

### – విత్తన మేళాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి



**యాచారం, మే 22 (ప్రజాజ్యోతి):** పంట దిగుబడిలో అధిక దిగుబడినిచ్చే పంటలకై పీజేటిఎస్ఎయు యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ రాజేంద్రనగర్ హైదరాబాదులో రేపు సీడ్ (విత్తన) మేళాను నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ బుధవారం తెలిపారు. రైతులు తమ పంట దిగుబడిలో అధిక దిగుబడినిచ్చే పంట కారకాలు, రకాలపై వివిధ పంటల సంకరజాతులను ప్రదర్శించడానికి రైతులకు ఒకే చోట నాణ్యమైన విత్తన విక్రయాలు ఏర్పాటు చేయడమే ఈ మేళా ప్రధాన ఉద్దేశం అని అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన కేంద్రంతోపాటు ఉద్యాన, పశువైద్య విశ్వవిద్యాలయాలు, ఐసిఏఆర్ ఇన్స్టిట్యూట్‌లు, పబ్లిక్ సెక్టార్ సీడ్, ఆయా పంటల రకాల విత్తనాల విక్రయాల్ల ఏజెన్సీలు ఈ మేళాలో పాల్గొననున్నాయని చెప్పారు. నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసేందుకు సుమారు 2000 మంది రైతులు విత్తన మేళాలో పాల్గొనాలని మేళాలో రైతులకు అవగాహన కల్పించనున్నారని తెలిపారు.

## శెట్టి భలిజ జంటనగరాల అధ్యక్షులు

## దంపర బోయిన శ్రీనివాస్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన

## బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ మే 22(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం శెట్టి భలిజ జంటనగరాల అధ్యక్షులు దంపర బోయిన శ్రీనివాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో వాసు రవి నారాయణ రెడ్డి నగర్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మంచికి మారుపేరు మా మిత్రుడు అందరినీ చిరునవ్వుతో పలకరించి అందరిలో కలిసిపోయే ఇలాంటి మిత్రునికి జన్మదిన శుభాకాంక్షలు చెప్పడం ఎంతో ఆనందంగా ఉందని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు యాది రెడ్డి గణపతి భాస్కర్ కార్తీక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి ఎస్సై యం నాగరాజును సస్పెండ్

**కొమురవెల్లి, మే 22 (ప్రజాజ్యోతి)** పరాయి స్త్రీతో సహజీవనం వ్యవహారంలో సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని కొమురవెల్లి ఎస్. ఐ గా విధులు నిర్వహిస్తున్న యం.నాగరాజును సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 1 ఐజీపి శ్రీ ఎ. వి. రంగనాథ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొమురవెల్లి ఎస్.ఐ నాగరాజు, తమ భార్యకు విడాకులు ఇవ్వకుండా పరాయి స్త్రీతో సహజీవనం చేస్తున్నట్లుగాఎస్.ఐ పై ఆరోపణలు రావడంతో ఎస్.ఐ నాగరాజు భార్య తన పిల్లల కోసం కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించింది . ఈ సంఘటన పై సిద్దిపేట పోలీస్ కమిషనర్ విచారణ జరిపి ఇచ్చిన నివేదికలో ఆరోపణలు నిర్ధారణ కావడంతో ఎస్.ఐ నాగరాజును సస్పెండ్ చేస్తూ బుధవారం మల్టీ జోన్ 1 ఐ. జి రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు.



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి

## అభిమాని దినేష్ పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది



**కుత్బుల్లాపూర్ మే 22(ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అభిమాని దినేష్ పుట్టినరోజు సందర్భంగా కే. ఎస్.ఆర్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. కొలన్ శ్రీనివాస్ రెడ్డి దినేష్ ని శాలువాతో సత్కరించి, ఆశీస్సులు అందించిన అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1 వాసులు దాస్, సంతోష్, దయానంద్, సునీల్, సమద్, నాని, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మధురాపూర్ గ్రామంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు



షాద్ నగర్, మే 22(ప్రజాజ్యోతి): వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామంలోనిబాల బాలికలకు ఆంగ్లంలో కూడా మంచి పట్టు ఉండాలని ఉద్దేశంతో స్వచ్ఛందంగా ఫరూక్ నగర్ మండలం మధురాపూర్ గ్రామంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్సెస్ ప్రారంభించడం జరిగింది. క్లాసెస్ కి అధిక సంఖ్యలో గ్రామ బాలబాలికలు రావడం జరిగింది. స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్సెస్ కి వచ్చిన పిల్లలందరికీ వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నోటు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలోని యువత మార్పుకి స్ఫూర్తికి నిదర్శనం అని పేర్కొంటున్నారు.

## గిరిజనుల సమస్యలకు కచ్చితంగా పరిష్కరిస్తాం

– ఎస్టి కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్

– హుస్సేన్ ను కలిసిన మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్



యాచారం, మే 22 (ప్రజాజ్యోతి): మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు సభావట్ గణేష్ ఇతర నాయకులు బుధవారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై హుస్సేన్ నాయక్ స్పందించారని కచ్చితంగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని రవీందర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మంతన్ గౌరెల్లి బూత్ అధ్యక్షులు సభావట్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# వివాహిత అదృశ్యం

మొయినాబాద్ మే 22( ప్రజా జ్యోతి) వివాహిత కనిపించకుండా పోయిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పజిగూడ లో జరిగింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తేదీ 22-05-2024 అనగా బుధవారం ఉదయం 10 గంటల సమయంలో చందన్ పేట అరుణ. ఆమె ఇంట్లో నుండి ఎవ్వరికి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు అని ఆమె భర్త కుమార్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. తన భార్య ఆచూకీ కోసం చుట్టుపక్కల మరియు బంధువుల దగ్గర తెలిసిన వాళ్ళ వద్ద వెతికిన ఆమె ఆచూకీ దొరకలేదు. ఆ చూకీ తెలిసిన వాళ్లు ఈ ఫోన్ నెంబర్ సంప్రదించగలరు. 9989016947 ఈ మేరకు భర్త చేసిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్టు తెలిపారు.



## బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



చిన్నకోడూరు ప్రజాజ్యోతి :సిద్దిపేట జిల్లాలోని చిన్న కోడూర్ మండల కేంద్రంలోని శ్రీ బీరప్ప దేవాలయ ఉత్సవాల్లో బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీరప్ప దయ వలన ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. బీరప్ప ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, ఎంపీపీకూర మాణిక్య రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు ఉమేష్ చంద్ర, బీరప్ప సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్యకు పునాది వేసిన
# తొలి సామాజిక విప్లవ కారుడు భాగ్యరెడ్డి వర్మ

– బిడిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్



రాయపోల్ మే 22 (ప్రజా జ్యోతి): స్త్రీ విద్యకు పునాది వెసినతొలి సామాజిక విప్లవ కారుడు భాగ్యరెడ్డి వర్మ అని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు.సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ 136 వ జయంతి సందర్భంగా బుధవారం గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో,అంబేద్కర్ భవన్ లో భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలల వేసి జయంతోత్సవాలను జరిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఆది హిందు మహాసభ పేరుతో దక్షణ భారత దేశ ప్రజలను అసమాతలకు వ్యతిరేకంగా చైతన్య పర్చదాన్నారు.చదువు నిరాకరించిన స్త్రీల కు 26 పాఠశాల లను ఏర్పాటు చేసి స్త్రీల విద్యను అందించిన సామాజిక విప్లవకారుడు భాగ్యరెడ్డి వర్మ అని కొనియాడారు.డాక్టర్ అంబేద్కర్ తో కలిసి పని చేసి దళిత దేశ నేత అంబేద్కర్ ను ప్రకటించాడని గుర్తు చేశాడు.ఈ కార్యక్రమంలో దళిత ఉద్యోగుల ఐక్య వేదిక నాయకులు పి.ఎల్లయ్య,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, గౌసొద్దీన్, చంద్రం , తదితరులు పాల్గొన్నారు

## పుస్తకాలు విజ్ఞానాన్నివ్వడమే కాదు, మనిషి ప్రవర్తననీ మారుస్తాయి

– సోషల్ మీడియా ప్రభావం నుంచి పుస్తక పఠనం వైపు మళ్ళించడానికి గ్రంథాలయాలు

– తంగళ్ళపల్లి గ్రామంలో గ్రంథాలయం ప్రారంభించిన తైదల అంజయ్య





కోహెడ, మే 22 (ప్రజా జ్యోతి) పుస్తకాలు విజ్ఞానాన్నివ్వడమే కాదు, మనిషి ప్రవర్తననీ మారుస్తాయి అని రచయిత, కవి,ఉపాధ్యాయులు తైదల అంజయ్య అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లిలోని ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చుక్క ఎల్లయ్య ఆధ్వర్యంలో నూతన గ్రంథాలయానికి శ్రీకారం చుట్టారు.గ్రంథాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తైదల అంజయ్య హాజరై గ్రంథాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఇప్పుడు ఉన్న సోషల్ మీడియా ప్రభావం నుంచి పుస్తక పఠనం వైపు మళ్ళించడానికి గ్రంథాలయాలు ఉపయోగపడతాయన్నారు. గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందించే కేంద్రాలని నొక్కి చెప్పారు. దేవాలయం మనిషికి ఒక గంట మనశ్శాంతినిస్తే గ్రంథాలయము జీవితాన్ని మార్చి వేస్తుందన్నారు. గ్రంథాలయ ఉద్యమమే నిజాం కు వ్యతిరేకంగా పోరాడే శక్తిని ఇచ్చింది అన్నారు. ఈ గ్రంథాలయంలో రామాయణ, మహాభారతాల నుండి మహనీయుల జీవిత చరిత్రలు కథల పుస్తకాలు కంప్యూటర్ విద్యకు సంబంధించి పుస్తకాలు ఉన్నాయి అన్నారు. ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక అన్నట్లుగా ఈ పుస్తకాలను ఉపయోగించుకొని జ్ఞానాన్ని పొంది సమాజ మార్పులో భాగం కావాలని విజ్ఞప్తి చేశారు. అక్షరం జ్ఞానం వల్లే ఈరోజు అంబేద్కర్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొంది గౌరవించబడుతున్నాడన్నారు. చదువు నేర్చుకోవడం వల్ల ఉద్యోగం రాకపోయినా తన నిత్యజీవితంలో ఏ పని చేసినా ఆ పనిని నైపుణ్యంతో ఇతరుల కంటే భిన్నంగా చేస్తాడన్నారు. గ్రామంలోని యువతీ,యువకులు గ్రంథాలయాన్ని ఒక వెలుగు రేఖగా భావించి దాన్ని ఉపయోగించుకొని భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తడిసిన రాజశేఖర్ రెడ్డి, లింగంపల్లి సంతోష విద్యార్థి, శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రాణి టీచర్, మధు తో పాటు గ్రామ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శివ్వంపేట భారత్ పెట్రోల్ పంపులో ఘరానా మోసం

– వాహనదారులు తస్మాత్ జాగ్రత్త

– యజమాన్యంకి చెప్పిన పట్టించుకోని వైనం

శివ్వంపేట ప్రజాజ్యోతి:శివ్వంపేట మండల కేంద్రంలోని అంజనా ఫీలింగ్ స్టేషన్ భారత్ పెట్రోల్ పంపులో పెట్రోల్ పోయించుకుంటున్నారా,,,,, తస్మాత్ జాగ్రత్త,శివంపేట మండల కేంద్రంలో గల అంజన్న ఫీలింగ్ స్టేషన్ (భారత్ పెట్రోల్ పంపు) లొ లీటర్ పెట్రోల్ కి 50 ఎంఎల్ తరుగుదల వస్తుంది అని మండల కేంద్రానికి చెందిన అమలాపురం విజయ్ అన్నారు,ఒక లీటర్ పెట్రోల్ ని 1లీటర్ వాటర్ బాటిల్ లో పోయించుకోగా



50 ఎంఎల్ తక్కువ రావడం జరిగింది.వాహనదారులు పంపు సూపర్వైజర్ తో మాట్లాడగా సూపర్వైజర్ నాగరాజు తక్కువగా వస్తుందని వాస్తవమే అని ఒప్పుకున్నారు.పంపు యజమాని మురళీధర్ రెడ్డి కి సూపర్వైజర్ నాగరాజు ఫోన్ చేయగా అలాగే పంపు నడిపించమని చెప్పడం జరిగింది.దీనిపైన వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు,కోలమానాల తూనికల శాఖ అధికారులు సకాలంలో స్పందించి పంపు యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేశారు,